


వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్
: మంత్రి ధనసరి సీతక్క

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -91 శనివారం 14 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

**జూన్ 13 (జర్నలిస్టు వార్త)** సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వోగా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్

మిగతావి 2లో

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు.

మిగతావి 2లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** పభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా

మిగతావి 2లో



## 16న విచారణకు రండి

### - కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో

మిగతావి 2లో

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!



**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,

మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### - అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ

# కక్షసాధింపే...

- యధేఛ్చగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని

మిగతావి 2లో

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం,జూన్13:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70

మిగతావి 2లో

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

(మొదటి పేజీ తరువాయి)

నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్వద పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇష్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ–ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

# దళితులపై అక్రమ కేసులు దారుణం

**- జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా**

**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కా రు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యా యమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థాని కులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు–లో ప్రస్తావి ంచనున్నట్లు– తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరా లను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించ డమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

# ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు–.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ–సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు–ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు–బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు–నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్ల లో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు–బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు–బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ–తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

**● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్**

**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు–తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు–సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు– వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ– అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం–2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు– డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు– చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు– రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచి ంచారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు–, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.పామాయిల్ ఉత్పత్తిపై ప్రాము ఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు– అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలం గాణలో మినిమం గ్యారెంటీ– ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చి న తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు



**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ –టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు– లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

జర్నలిస్ట్ వార్త

శనివారం 14 జూన్ 2025

# వర్షాకాలం వచ్చేసింది పారిశుధ్యం పై దృష్టి పెట్టండి

**సత్తుపల్లి/జూన్13(జర్నలిస్ట్ వార్త):** వర్షాకాలం వచ్చేసింది దాంతోపాటే విష జ్వరాలు విజ్రంభించే అవకాశం ఉంది. సత్తుపల్లి పట్టణం, రూరల్ గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం వానాకాలం తో పాటే అనేకరకాల వ్యాధుల కూడా వస్తున్నాయి. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఈ సీజన్ లో దోమల విజృంభణ విపరీతంగా ఉంటుంది. దోమ కాటు వలన విష జ్వరాలు, డెంగ్యూ కూడా వ్యాప్తి చెంది ప్రజలకు ప్రాణతకం మారి ప్రజల ఆరోగ్యం, ఆర్థికంగా చితికిపోవుచున్నారు. అలా జరగకుండా ఉండాలంటే డ్రైనేజీలు చెత్త చెదారం పేరుకుపోకుండా చూడాలి. ఈ కాలంలో ముందస్తుగా అధికారులు పర్యవేక్షణ చేసి ఎక్కడ మురుగునీరు కనపడిన చెత్తాచెదారం ను తొలగించే ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు చాలా మేలు చేసిన వారు అవుతారు. ముఖ్యంగా గ్రామాలలో చూసినట్టయితే పాలకవర్గం లేక 20 నెలల పైగా కావస్తుంది దాంతో



గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. మున్సిపాలిటీలో చూసినట్లయితే పాలకవర్గం లేక సంవత్సర కాలం గడుస్తుంది. దీంతో ప్రత్యేక అధికారులు పరిపాలనలో మున్సిపాలిటీలు, పంచాయతీలు నడుస్తున్నాయి. దీనివలన పాలకవర్గం లేకపోవడంతో ముఖ్యంగా నిధుల సమస్య వస్తుంది. కనుక ముందస్తుగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాల వారీగా మరియు మున్సిపాలిటీలో వార్డుల వారిగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లయితే ప్రజారోగ్యం కాపాడినట్లె, పట్టణాల్లో చూసుకున్నట్లయితే ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రం చేస్తూ మురుకి నీరు చేరకుండా చూడాలని అదేవిధంగా ఖాళీ ప్రదేశాలలో విపరీతంగా పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. ఆ ఖాళీ జాగాలు ఎవరివో కనుక్కొని వారికి నోటీసు ఇచ్చినట్లయితే ఆ పిచ్చి మొక్కలు తొలగిస్తారు లేని పక్షంలో అక్కడ దోమలు విపరీతంగా పెరిగి ఆ పరిసరాల్లో ప్రజలు విష జ్వరాలు బారిన పడే అవకాశం ఉంది. కనుక ఇప్పటికైనా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో విష జ్వరాలు బారిన పడిన వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది అని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో ఆరోగ్యం శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలి







**తల్లాడ/ జూన్13(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలని తల్లాడ మండలం సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు డి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, ఆధ్వర్యంలో పలు విత్తన దుకాణాలను, ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలను అనుమతి ఉన్న కంపెనీ ల నుండి తెచ్చుకోవాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రశీదులు ఇవ్వాలన్నారు. సీడ్ యాక్ట్ ప్రకారంగా రిజిస్టర్స్ నిర్వహించాలని సూచించారు.ఎరువులను పి ఓ ఎస్ మెషీన్ ద్వారా అమ్మకాలు జరపాలని తప్పనిసరిగా లైసెన్స్ యందు జత పరుచు కోవాలని వివరించారు.విత్తన డీలర్స్ కు,ఎరువుల డీలర్స్ కు కొన్ని సూచనలు అందించారు.

## వరంగల్ మహా నగర పలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శహత్ బాజ్ పాయ్



**హనుమకొండ/జూన్13 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ మహా నగర పలక సంస్థ కమిషనర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన శహత్ బాజ్ పాయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా చేసిన అంతకంటే పెద్ద అయినా గ్రేటర్ వరంగల్ కమిషనర్ గా రావడం చాలా ఆనందంగా ఉంది.ఇది నాకు మంచి అవకాశం గా భావిస్తున్నానని అన్నారు బాధ్యతయుతంగా అందరూ సమిష్టి కృషితో పని చేయాలని పిలుపునిచ్చారు

## క్యాతంపల్లి లో సామూహిక అక్షర అభ్యాసం





**ధర్మసాగర్/జూన్13(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి లో సామూహిక అక్షర అభ్యాసం శుక్రవారం ప్రధానోపాధ్యాయులు బండ రమేష్ అధ్యక్షత నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ విచ్చేసి సామూహిక అక్షర అభ్యాసం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాల లక్ష్యంతో గ్రామాల్లో ఉన్న పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించి ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఉపాధ్యాయులు కూడా చక్కటి విద్య బోధన అందించడం జరుగుతుందని గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి పిల్లలకు విద్యాబుద్ధులు అదేవిధంగా తల్లిదండ్రులకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ శ్రీమతి స్వప్న , మాజీ ఉపసర్పంచ్ రాజు, గ్రామస్తులు ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారెడ్డి, ,కిషన్ ,సంపత్ రెడ్డి మాధవి ,అంగన్వాడి టీచర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానం పాటించాలి



**ధర్మసాగర్/జూన్13 (జర్నలిస్ట్ వార్త):** పంట మార్పిడి విధానం రైతులు పాటించాలనిఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ దిలీప్ కుమార్ అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ దిలీప్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని, రసాయనిక మందులను అవసరం ఉన్నంత వరకే వాడాలని, అలాగే నీటి జాగ్రత్తగా వాడుకోవాలని, పంట మార్పిడి విధానాన్ని పాటించాలని తెలిపారు. డాక్టర్ విశ్వతేజ మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రసీదును భద్రపరచుకోవాలని గుర్తు చేశారు. అలాగే నాణ్యమైన విత్తనాలను, అధిక దిగుబడినిచే నూతన రకాలను పండించాలని, అలాగే చెట్లను రక్షించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ మాట్లాడుతూ మండలంలోని రైతులు అంతా తప్పకుండా జాతీయ రైతు గుర్తింపు కార్డుల కోసమై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీమతి నవ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులుతో పాటు అభ్యుదయ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



**హనుమకొండ/జూన్13(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సు ను తనిఖీ

### -అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**గణపురం/జోన్13(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని అప్పాయిపల్లి గ్రామంలో శుక్రవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ భూభారతి రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ద్వారా ప్రజలకు భూ సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ లోకి వరద నీరు రాకుండ చూడాలి

### తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం రామ నర్సింహారెడ్డి




**తల్లాడ/జూన్13(జర్నలిస్ట్ వార్త):** అంగన్వాడి స్కూల్ లోకి వరద నీరు రాకుండ చూడాలని తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం రామ నర్సింహారెడ్డి అన్నారు.

తల్లాడ మండలం వర్షాల వల్లలక్ష్మీపురం గ్రామం లోకి శుక్రవారం అంగనవాడి స్కూల్లో వరద నీరు రావడంతో పిల్లలు కూర్చోవతి కాకుండా వాటర్ పూర్తిగా నిలిచిపోయినాయి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ తక్షణమే సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కి అధికారులు స్కూల్ లోకి వాటర్ నిలవకుండా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి స్కూలు పిల్లలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అధికారులను వేడుకోవడం జరుగుతుందని తెలిపారు.

ద

# మంత్రి తుమ్మల ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు





**కల్లూరు/జూన్13(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు నిర్మాణం కొరకు ప్రభుత్వపరంగా స్థలం కేటాయించాలని శుక్రవారం ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు,వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, కన్యకా పరమేశ్వరి దేవ్యాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, పాల్వాయి సీతయ్య, కొప్పురపు బలరాం, పసుమర్తి లక్ష్మణరావు, వసుమర్తి రాంబాబు, చలవాది నగేష్, దోసపాటి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, తల్లాడ రమేష్, కల్వకుంట్ల గోపాల్ రావు, రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం, వీరవెల్లి రాజేష్, మృత్యుంజయరావు, బూర్లె పుల్లారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి శ్రావణ్ కుమార్, వెంపటి జగదీష్, మాడిశెట్టి మదన్మోహన్, బూర్లె లక్ష్మీనారాయణ తేలుకుంట ఓంకార్, మల్లాల యుగేందర్ కందిబండ వేణుగోపాల్ కైలాసపు వేణుగోపాల్ పసుమర్తి శ్రీనివాస్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

### : మంత్రి ధనసరి సీతక్క

**పెద్దపల్లి జూన్13(జర్నలిస్ట్ వార్త):** లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. వారం రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సీతక్క ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రెండు మూడు రోజుల్లో రైతులకు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. నోటిఫికేషన్ వచ్చిన నెలరోజుల లోపే ఎన్నికలను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం.గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు గతేడాది జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు ఏప్రిల్ లోనే ముగిశాయి.ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జులైలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది

# జెండా పండుగ సంబరాలకు సిద్ధం కండి

## బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్





**వలిగొండ/జూన్13(జర్నలిస్ట్ వార్త):** జెండా పండుగ సంబరాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రామన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం వలిగొండ మండల శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షత రామచంద్ర మాదిగ నిర్వహించగా ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యావత్తు మాదిగ ప్రజలందరూ ఈ జెండా పండుగను ఘనంగా నిర్వహించి మాదిగల ఐక్యత మరోసారి ఈ దేశానికి రుజువు చెయ్యలని తెలిపారు. ఈ దేశంలో అణగారిన వర్గాల తరఫున ప్రశ్నించే గొంతుక పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారేనని గుర్తు చేశారు. ఈ జన్మదినం వేడుకలు ద్వారా మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో గ్రామ కమిటీల నిర్మాణంతోపాటు నూతన జెండా గద్దెల నిర్మాణం చేపట్టి ఈ ఆవిర్భవ ఉత్సవాలలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలను ఏకం చేసి ఎమ్మార్పీఎస్ జెండా పండుగ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. మాదిగలకు మాదిగ ఉపకలాలకు అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని తెలిపారు. వలిగొండ లో ఉన్నజెండా గద్దెను ఎమ్మార్పీఎస్ నాయకులతో వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దండోరా మల్లేష్ అన్న మాదిగ రామన్నపేట ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దుబ్బ దానయ్య మాదిగ వలిగొండ మండల ఇన్చార్జ్ నల్ల స్వామి మాదిగ మాజీ మండల అధ్యక్షులు అంజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ







**ఖమ్మం బ్యూరో/జూన్13(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ.డీ.ఎల్.ఆర్.సి సమావేశం అదనపు కలెక్టర్నిర్వహించారు.ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు.2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ తో మానసిక ఒత్తిడి దూరం




రాయపర్తి/జూన్13(జర్నలిస్ట్ వార్త):యోగాతో మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని ఆయుష్ డాక్టర్ కొండూరి రవి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యువతకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ తోనే నిద్రలేమి,మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చని తెలిపారు.మానసిక,శారీరక ప్రశాంతతకు యోగాసనాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ కల్పన,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా సీఎం రేవంత్ నాటకాలు

## దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: కేటీఆర్



పరిపాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా నాటకాలాడుతున్నారని, హామీలు అమలు చేయలేక ప్రజలదృష్టిని మళ్లించేందుకే పూటకోవిధంగా కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, విచారణ పేరుతో సాగదీసినా ప్రయోజనం లేదన్నారు.. పదేళ్లకిందట నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి కేసుకూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.ఇద్దరిపైకూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. తామిద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు సిట్టింగ్ జడ్జి సమక్షంలో టీవీ లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షకు తనతోపాటు దమ్ముంటే రేవంత్‌రెడ్డి కూడా సిద్ధం వాలని సవాల్ విసిరారు. తాజాగా ఏసీబీ నోటీసు వచ్చిందన్న కేటీఆర్.. సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరై అన్నివిధాలుగా సహకరిస్తానన్నారు. చిల్లర చేష్టలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న దద్దమ్మ రేంత్‌రెడ్డిని, అసమర్థ కాంగ్రెసను వదిలిపెట్టేదిలేదని, వెంటాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, సర్జరీ తర్వాత కోలుకుంటున్నట్లు పల్లా ఆయనకు వివరించారు.

# మరమత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం

**కల్లూరు/జూన్13(జర్నలిస్ట్ వార్త):** మరమ్మతుల కారణముగా శనివారం ఉదయం8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కల్లూరు సబ్ స్టేషన్ పరిధి ముచ్చారం ఫీడర్ పరిధిలో గోపాలదేవబోయినపల్లి,వాచ్యానాయక్ తండా, కిష్టయ్య బంజర,హనుమ తండా, గనియా తండా, చెలియా తండా, పుల్లయ్య బంజర,తూర్పులోకారం, పడమట లోకారం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదరులు సహకరించాలని కల్లూరు విద్యుత్ శాఖ అధికారి ఆర్. వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఊగ మునిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి/జూన్13(జర్నలిస్ట్ వార్త):మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత మామయ్య ఊగ ఎల్లయ్య ఆనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి పార్దివ దేహానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటో హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శృతి మించుతున్న మద్యం బాబుల ఆగడాలు



**కల్లూరు/జూన్13(జర్నలిస్ట్ వార్త):** తిరువూరు క్రాస్ రోడ్డు సెంటర్ నందు శృతిమించుతున్న మందు రాయుళ్ల అరాచకాలు.మద్యం మత్తులో ఇద్దరు మిత్రులు ఘర్షణ చివరికి శృతిమించి కోడి కత్తితో దాడి చేసే వరకు వచ్చింది. రాజు అనే వ్యక్తి మేక రవి అనే తోటి మిత్రుడి మెడ పై భాగాన గట్టిగా పొడవడం వల్ల అపస్మారక స్థితికి వెళ్లిన రవి ని 108 ద్వారా ఖమ్మం హాస్పిటల్ కి తరలిస్తున్నట్లు తండ్రి మేక శ్రీను తెలిపారు.మేక శ్రీను ప్రముఖ తైవాన్ చేతిపంపుల మెకానిక్ అనే సమాచారం. యన్.యస్.పి నుండి రామకృష్ణాపురం వరకు అసాంఘిక కార్యక్రమాలకు మందుబాబుల ఆగడాలకు నిలయం గా మారాయి, పరిమితికి మించిన మద్యం షాపుల వల్ల యూవత వ్యవహరిస్తున్న తీరుతో రోజు రోజుకు శృతి మించుతున్న మందు రాయుళ్ల అరాచకాలు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ద

# ఊకల్ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



**రాయపర్తి/జూన్13(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వి.శ్రీనివాస్ పాల్గొని నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, అనిత, శ్రీనివాస్, సురేష్, శిరీష నాగేశ్వర్, సంకూరి రాజు, సంధ్య, , రాజేశ్వరి ,రామ్మూర్తి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా రెవిన్యూ సమస్యలు పరిష్కారం

## అడపా అనిల్ జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు



**తల్లాడ/జూన్13(జర్నలిస్ట్ వార్త):**గ్రామ సభల ద్వారా రెవిన్యూ సమస్యలు పరిష్కారం జరుగుతున్నాయని జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు అడపా అనిల్ అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ తల్లాడ మండలం నూతన కల్లు గ్రామంలో జరిగినా బు భారతి చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చరన్నారు ఈ బు భారతి చట్టం లొ సమస్య లు పరిష్కరానికి అవకాశం ఉందని గ్రామం లొ జరుగుతున్నా రెవిన్యూ సదస్సులో రైతులు తమ భూములుకు సంబందించిన సమస్యలు పరిస్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలిని కోరారు. రైతులుకు సూచించారు ఈ కార్యక్రమం లొ తల్లాడ ఆర్ఐ ఖాజా మోహినూద్దీన్ స్టాలిన్.జానిషరీఫ్ రహీమ్ నరసయ్య. కళ్ళపు వెంకటయ్య.వీరబాబు ముదిరాజ్ తదితరులు ఉన్నారు

# ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ బదిలీ

## ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మంబ్యూరో/జూన్13 (జర్నలిస్ట్ వార్త):** అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ అధికారి, 2017లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ వీ పి ఎస్ బయలు సి లో ఆల్ ఇండియా ర్యాంక్ 1 సాధించాడు. 2018 లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు. ఆ తర్వాత 2021లో భద్రాద్రి జిల్లా కలెక్టర్‌గా, 2023లో హైదరాబాద్ కలెక్టర్‌గా నియమితుడయ్యాడు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నాడు. అనుదీప్ దురిశెట్టి గురించి యు పి ఎస్ సి లో టాపర్ గా2017లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ యు పి ఎస్ సి లో ఆల్ ఇండియా ర్యాంక్ 1 సాధించాడు. జననస్థలం:జగిత్యాల, తెలంగాణ. విద్య: బి ఐ టి ఎస్ పిలానీ నుండి ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ పట్టభద్రుడు. పనిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ కస్టమ్స్ పరోక్ష పన్నులుగా పనిచేశాడు. పదవులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టరు, భద్రాద్రి జిల్లా కలెక్టరు, హైదరాబాద్ జిల్లా కలెక్టరు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్ నియామకం మైయ్యారు.

# వేంసూరూ టిడిపి మండల అధ్యక్షుడుగా భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి,



**వేంసూరు/జూన్13(జర్నలిస్ట్ వార్త):**వేంసూరు మండలం టిడిపి మండల అధ్యక్షులుగా భీమ్ రెడ్డి మురళీధర్ రెడ్డి, ఎందుకు ఉన్నట్లు శుక్రవారం తెలిపారు.సందర్భంగా,సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కేతినేని హరీష్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు పోట్రు రామారావు ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షుడిగా భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా బింగి రవి ప్రధాన కార్యదర్శిగా మేరంపూడి చంద్రశేఖర రావు ని ప్రకటించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోట్రు రామారావు కల్లూరు మండల ఎస్సీ సెల్ విజయదాస్ నాగేశ్వరరావు ఇమ్మడి మల్లేశ్వరరావు కృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ పర్యటనకు ముగ్గురు తెలంగాణ విద్యార్థులు ఎంపిక

**హైదరాబాద్,జూన్ 13 (జర్నలిస్టు వార్త)**



జాతీయ స్థాయి సైన్స్ పరిశోధనల్లో సత్తా చాటిన ముగ్గురు తెలంగాణ విద్యార్థులు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో మొత్తం 54 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో నారాయణపేట గురుకుల పాఠశాల విద్యార్థి ఏ.శివారెడ్డి, మంచిర్యాల జిల్లా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని సాయి శ్రీవల్లి, కరీంనగర్ జిల్లా పరమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని శుభశ్రీ సాహు ఉన్నారు. వీరు ఈనెల 15 నుంచి 21 వరకు జపాన్‌లో పర్యటించనున్నారు. భారత్‌లోని యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ (జెఎసటీ) ఈ కార్యక్రమాన్ని 2016 నుంచి నిర్వహిస్తోంది. ఇప్పటివరకు తెలంగాణ నుంచి 21 మంది విద్యార్థులు జపాన్‌లో పర్యటించారని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సంచాలకులు జి.రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ధర్మసాగర్ లో గుడి పండుగ మహోత్సవం





**ధర్మసాగర్/జూన్13(జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న రోమన్ క్యాథలిక్ పునీత అంతోని వారి దేవాలయ గుడి పండుగ శు క్రవారం రోమన్ క్యాథలిక్ క్రైస్తవ భక్తులు భక్త శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు విచారణ గురువులు ఫాదర్ రెవ. రెండ్ ఫాదర్ జోజి బాబు పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమానికి సెయింట్ జేవియర్ మేజర్ సెమినరీ డైరెక్టర్ కరుణాపురం రెవరెండ్ ఫాదర్ ఎస్ బాలశౌరి విచ్చేసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ. జూన్ 13న పునీత అంతోని వారు మరణించిన రోజు ఈ రోజున అన్ని దేశాల్లో పునీత అంతోని వారిని గుర్తు చేసుకోవడం జరుగుతుంది పునీత అంతోని వారు ధనవంతుల కుటుంబంలో పుట్టి పేదల పట్ల ప్రేమ అనురాగాలు చూపి ఏసుప్రభు చూపిన మార్గంలో నడుచుకొని అనేకమైన ఏసు బోధనలు చేశారని గుర్తు చేశారు ఈ రోజున ధర్మసాగర్ చర్చికి పునీత అంతోని వారి పేర చర్చి నెలకొల్పడం జరిగిందని వారి పేర ఈ రోజున గుడి పండుగ చేసుకోవడం సంతోషకరమని ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సిరీలియా గాయక బృందం క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ -గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు**

**రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం బ్యూరో/జూన్13(జర్నలిస్ట్ వార్త):**
అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.

కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్



సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.

గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.

అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం

**వర్ధన్నపేట జూన్ 13 (జర్నలిస్టు వార్త)** వర్తన్నపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి గ్రామానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆర్ నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేయగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సహకరించాలని నాయకుల కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ సాంస్కృతి సేన అధ్యక్షులు బిర్రు సురేందర్, జక్కి గోపాలు జిల్లా నాయకులు మరుపట్ల ప్రశాంత్ యువజన నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బిర్రు చంద్రయ్య బిర్రు భాస్కర్ గ్రామపంచాయతీ సెక్రటరీ హైమద్ హుస్సేన్ గ్రామ కారోబార్ సుధాకర్ గ్రామ ప్రజలు బిర్రు బల్ల కుమార్ యాకయ్య దర్గయ్య గోలి బాబు తదితరులు పాల్గొన్నారు.

